ChimataMusic.com

# గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది..

**చిత్రం: సిరిసిరిమువ్వ (1976)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

ఝణణ ఝణణ నాదంలో.. ఝుళిపించిన పాదంలో..

జగము జలదరిస్తుంది.. పెదవి పలకరిస్తుంది!!

గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది..

గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది!!

గుండె ఝల్లుమంటుంటే.. కవిత వెల్లువవుతుంది..

గుండె ఝల్లుమంటుంటే.. కవిత వెల్లువవుతుంది!!

గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది..

**చరణం 1:**

అమరావతి శిల్పంలో అందమైన కళలున్నాయి..

అవి నీలో మిలమిల మెరిసే అరకన్నుల కలలైనాయి..

అమరావతి శిల్పంలో అందమైన కళలున్నాయి..

అవి నీలో మిలమిల మెరిసే అరకన్నుల కలలైనాయి..

నాగార్జున కొండకోనలో.. నాట్యరాణి కృష్ణవేణి..
నాగార్జున కొండకోనలో.. నాట్యరాణి కృష్ణవేణి..
నీ విరుపుల మెరుపులలో.. నీ పదాల పారాణి!!

గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది..
గుండె ఝల్లుమంటుంటే.. కవిత వెల్లువవుతుంది..
గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది!!

**చరణం 2:**

తుంగభద్ర తరంగాలలో సంగీతం నీలో వుంది..
రంగరంగ వైభవంగా పొంగి పదం పాడిస్తుంది..
తుంగభద్ర తరంగాలలో సంగీతం నీలో వుంది..
రంగరంగ వైభవంగా పొంగి పదం పాడిస్తుంది..

అచ్చ తెలుగు నుడికారంలా.. మచ్చలేని మమకారంలా..
అచ్చ తెలుగు నుడికారంలా.. మచ్చలేని మమకారంలా..
వచ్చినది కవితాగానం.. నీవిచ్చిన ఆరవప్రాణం!!

గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది..
గుండె ఝల్లుమంటుంటే.. కవిత వెల్లువవుతుంది..
గజ్జె ఘల్లుమంటుంటే.. గుండె ఝల్లుమంటుంది!!